సాక్షి పల్నాడు

శుక్రవారం । 23 । ఫిబ్రవరి । 2024




రామాలయ ప్రతిష్ఠ వేడుకలు

భట్టిప్రోలు: మండలంలోని అద్దేపల్లిలో నిర్మించిన రామచంద్రస్వామి ఆలయ నూతన ప్రతిష్ఠా కుంభాభిషేక మహోత్సవాలు గురువారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి.



ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

మంగళగిరి: ఈనెల 29న నిర్వహించనున్న భావనారుషి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఆహ్వాన పత్రికలను పద్మశాలీయ బహుత్తమ సంఘం ప్రతినిధులు గురువారం ఆవిష్కరించారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 516.80 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.

న్యూస్‌రీల్

రాజ్యాంగంపై అవగాహన అవసరం



నరసరావుపేట: రాజ్యాంగంలోని అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు రచించిన భారత రాజ్యాంగ ప్రవేశిక పుస్తకాన్ని గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా రచించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం, అందులోని అంశాలపై అవగాహన కలిగి ఉండాలనే లక్ష్యంతో రచించిన పుస్తకాన్ని విద్యార్థులంతా తప్పకుండా చదవాలని కోరారు. రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలతో పాటు రచన కమిటీ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేసిన అమూల్యమైన కృషిని పుస్తకంలో ప్రస్తావించారు. రాజ్యాంగంపై విద్యార్థుల్లో మరింత విశ్వాసం, నమ్మకం పెంపొందించడమే లక్ష్యంగాని రచించిన పుస్తకాన్ని లాభాపేక్షకు తావులేకుండా విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. నామమాత్రపు రుసుముతో లభ్యమయ్యే రాజ్యాంగ ప్రవేశిక పుస్తకాన్ని విద్యాలయాల్లో లభ్యమయ్యేలా కృషి చేయాలని కలెక్టర్‌ను ఎమ్మెల్సీ కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్ కుమార్, జి. విజయసారథి పాల్గొన్నారు.

జగన్నాథునికి పంచామృత అభిషేకం



ముప్పాళ్ల: చాగంటివారిపాలెంలో వేంచేసియున్న సుభద్ర బలభద్ర సహిత జగన్నాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం మొదటి రోజు పంచామృత అభిషేకం నిర్వహించారు.

శతాధిక వృద్ధురాలు మృతి




తిరుపతమ్మ(ఫైల్)

యడ్లపాడు: యడ్లపాడు గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు పోపూరి తిరుపతమ్మ (102) బుధవారం రాత్రి ఆమె స్వగృహంలో మృతిచెందారు. ఆమెకు కుమారుడు కాళిదాసు, కుమార్తె సామ్రాజ్యమ్మతోపాటు మనుమలు, మనుమరాండ్లు, ముని మనుమలు, ఇలా ఐదు తరాలను ఆమె చూశారు. భర్త పోపూరి వెంకటేశ్వర్లు సుమారు 25 సంవత్సరాల కిందట మృతి చెందాడు. తిరుపతమ్మకు 102 సంవత్సరాలు వచ్చినప్పటికీ బీపీ, షుగర్, గ్యాస్ ట్రబుల్ వంటి సమస్యలు ఏమీ లేవు. మందులు కూడా వాడేది కాదు. ఇప్పటికీ మంచాన పడకుండా తన పనులను తానే చేసుకుంటూ సాధారణ మృతి చెందింది.

నేడు స్టాఫ్‌నర్సులకు ప్రమోషన్ కౌన్సెలింగ్

గుంటూరు మెడికల్ : ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో స్టాఫ్‌నర్సులుగా పనిచేస్తున్న 14 మందికి హెడ్‌నర్సులుగా ప్రమోషన్ కౌన్సెలింగ్ శుక్రవారం నిర్వహిస్తున్నట్లు గుంటూరు ప్రాంతీయ వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ జి.శోభారాణి తెలిపారు. గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఆర్డీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరిగే ప్రమోషన్ కౌన్సెలింగ్ కు జోన్-3లో ప్రమోషన్‌కు అర్హత ఉన్న 14 మంది స్టాఫ్‌నర్సులు హాజరు కావాలన్నారు.

నిదానంపాటి అమ్మవారి ఆదాయం రూ.12 లక్షలు



దుర్గి: అడిగొప్పల నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి హుండీ కానుకలు లెక్కించగా రూ.12,01,375ల ఆదాయం వచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సైదమ్మ బాయి తెలిపారు. గురువారం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భక్తుల ఆధ్వర్యంలో 44 రోజుల పాటు భక్తులు అమ్మవారికి సమర్పించిన హుండీ కానుకల లెక్కింపు చేపట్టారు. కానుకల రూపంలో వచ్చిన ఆదాయాన్ని బ్యాంకు అధికారులకు అందజేసి సంబంధిత రసీదును తీసుకున్నట్లు అధికారులకు వివరించారు. ఈ నెల 24న ఆదివారం అమ్మవారి తిరునాళ్ల జరపనున్నట్లు పేర్కొన్నారు. వినుకొండ గ్రూప్ టెంపుల్స్ ఈఓ కొల్లి హనుమంతరావు, కరాలపాటి సుబ్బారావు, పాండురంగారావు, కలవల వెంకటేశ్వర్లు, ఎస్ఎంఆర్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

గెలుస్తాం.. చరిత్ర సృష్టిస్తాం

ప్రతిపక్షాల కుర్చీలు మడత పెట్టేందుకు ప్రజలు సిద్ధం

- ఈ జిల్లాలో టీడీపీ బ్యాచ్ గొర్రెల కానుకునే వాడికి మంత్రి పదవి ఇచ్చారంటూ ఎగతాళి చేశారు
- ఇక్కడే ఎంపీగా గెలిచి చూపిస్తా..
- జనం గుండెల్లో జగనన్న ఉన్నారు
- క్రోసూరు బీసీల ఆత్మీయ సదస్సులో నరసరావుపేట లోక్‌సభ సమన్వయకర్త అనిల్‌కుమార్ యాదవ్
- పెదకూరపాడులో 30 ఏళ్లలో జరగని అభివృద్ధి ఐదేళ్లలో జరిగింది : ఎమ్మెల్యే శంకరరావు



మాట్లాడుతున్న అనిల్ కుమార్ యాదవ్, వేదికపై రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, మోపిదేవి, ఎమ్మెల్సీ ఏసురత్నం, ఎమ్మెల్యే శంకరరావు తదితరులు

క్రోసూరు,పెదకూరపాడు: చరిత్ర కలిగిన నర్సరావుపేట లోక్‌సభ సమన్వయకర్తగా మొట్టమొదటి సారి బీసీ అయిన నాకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అవకాశం ఇచ్చారని ఇక్కడ గెలిచి, చరిత్ర సృష్టిస్తానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నరసరావుపేట లోక్‌సభ సమన్వయకర్త పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మార్కెట్ యార్డు ప్రాంగణంలో గురువారం రాత్రి నిర్వహించిన బీసీల ఆత్మీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సుకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అధ్యక్షత వహించారు. అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇదే జిల్లాకు చెందిన టీడీపీ పేటీఎం బ్యాచ్ నన్ను గొర్రెలు కాసేవాడినంటూ ఎగతాళి చేశారని, వారికి సవాల్ చేస్తున్నా ఇదే జిల్లాలో ఎంపీగా తాను గెలుస్తానన్నారు. నెల్లూరు నుంచి వచ్చే సమయంలో కొంత బాధపడ్డానని, పల్నాడులో అడుగుపెట్టాక జగనన్న సరైన ప్రాంతానికే తన్ను పంపారని అర్థమైందన్నారు. జనం గుండెల్లో గూడు కట్టుకున్న జగన్‌మోహన్‌రెడ్డిపై కట్టకట్టుకుని ప్రతిపక్షాలు వస్తున్నాయన్నారు. దమ్ము, పౌరుషం ఉన్న నాయకుడు సీఎం జగన్‌మోహన్ రెడ్డి అని, అందుకే ఒంటరిగా ఎన్నికల బరిలో ఉన్నారన్నారు. ప్రజలు ప్రతిపక్షాల కుర్చీలను మడతేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలు చొక్కాలు మడతపెట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి..

వర్ధంతికి, జయంతికి తేడా తెలియని వ్యక్తి.. సరిగ్గా మాట్లాడటం రానివ్యక్తి పోటీలో ఉండొచ్చు గానీ, గొర్రెలు కాసుకునే నేను మంత్రిని కాకుడదా అని అనిల్ యాదవ్ ప్రశ్నించారు. వైఎస్సార్ సీపీ సత్తా చాటేందుకు 50 రోజులు మాత్రమే ఉందని, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపిస్తే నా లాగానే అనేక మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు చట్టసభల్లోకి వెళ్తారన్నారు. టీడీపీ నేతలు, సినిమా వాళ్లు మీకు రూ.లక్షలు ఇస్తాం, బంగారం ఇస్తామంటూ మోసం చేసేందుకు వస్తారని వారి మాటలు నమ్మవద్దన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎంపీగా తనకు, ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు రెండు ఓట్లు వేసి పెత్తందారుల గర్వం అణచాలన్నారు.

నేతలకు బ్రహ్మరథం..

క్రోసూరు ఆత్మీయ సదస్సుకు హాజరైన నేతలకు పెదకూరపాడు నియోజకవర్గ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. జాతీయ బీసీసంఘం నేత, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, మోపిదేవి వెంకట రమణ, నరసరావుపేట లోక్‌సభ సమన్వయకర్త పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, పలు బీసీ కార్పొరేషన్ల చైర్మన్లకు ఘన స్వాగతం పలికారు. ముందుగా మండలంలోని పీసపాడు గ్రామం నుంచి వారికి గుర్రాలు, పొట్టేళ్లు, ఎడ్ల బండ్లతో భారీ బాణసంచాతో స్వాగతం పలికారు. బీసీ కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తొలుత క్రోసూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్, దివంగత ముఖమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు ర్యాలీగా సభా స్థలం వద్దకు చేరుకున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, నియోజకవర్గ యువజన నేత నంబూరు కళ్యాణ్ చక్రవర్తి, మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఐదు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులు, నేతలు పాల్గొన్నారు.



సదస్సుకు హాజరైన జనసందోహం



ర్యాలీలో ఎంపీ మోపిదేవి, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, అనిల్ కుమార్ యాదవ్

అభివృద్ధి చేశా.. ధైర్యంతో ఓటు అడుగుతున్నా..

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పెదకూరపాడు నియోజకవర్గంలో ఐదేళ్లలో 30 ఏళ్ల అభివృద్ధి చేసి చూపించానని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అభివృద్ధి చేశాను కాబట్టే ధైర్యంతో ఓటుఅడుగుతున్నానన్నారు. రూ.82 కోట్లతో స్కూళ్లు, రూ.27 కోట్లతో వైద్యశాలలు, సచివాలయాలు నిర్మించి గ్రామస్వరాజ్యం తెచ్చామన్నారు. చంద్రబాబు చెప్పే సంపద సృష్టి అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు లేదన్నారు. చంద్రబాబు అబద్ధాలకోరు అని ఆయన మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. పులిచింతల బ్యాక్ వాటర్‌తో క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ మండలాలకు తాగు, సాగు నీరు అందిస్తామన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమ, ఎలక్ట్రానిక్ పరికరాల పరిశ్రమ, అమరలింగేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధి, ఎత్తిపోతల పథకాలు, అమరావతి, ధరణికోటలను మున్సిపాల్టీలుగా చేస్తామన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించండి

ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం

2024 ఎన్నికల్లో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావును, ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం అన్నారు. 139 బీసీ కులాలను వెలుగులోకి తెచ్చి నామినేటెడ్ పదవులు ఇచ్చిన నేత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అనేకమంది బడుగులకు అరుదైన అవకాశం కల్పించారన్నారు.

గురుకులం.. భవిత పదిలం

- నాణ్యమైన విద్య, క్రమశిక్షణకు మారుపేరు మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు
- 5 నుంచి 10వ తరగతి వరకు ఉచిత వసతి, విద్య
- జిల్లాలో రెండు బాలికలు, రెండు బాలుర గురుకులాలు
- ఒక్కో గురుకులంలో 40 చొప్పున 160 సీట్లు భర్తీకి అవకాశం
- 5వ తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల
- మార్చి 1 నుంచి 31 వరకు దరఖాస్తుల స్వీకరణ.. ఏప్రిల్ 27న రాత పరీక్ష



వినుకొండ మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకులంలో విద్యార్థులు

సత్తెనపల్లి: వెనుకబడిన తరగతుల విద్యార్థుల చదువుకు దన్నుగా నిలుస్తూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. 'నాడు-నేడు' కార్యక్రమంతో మౌలిక వసతులు కల్పించారు. క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యాబోధన, రుచికరమైన భోజనం, బాలికలకు పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తుండడంతో ఏడాదికేడాది సీట్ల భర్తీకి డిమాండ్ పెరుగుతుంది. ఒక్కో సీటుకు 5 నుంచి 10 మంది చొప్పున విద్యార్థులు పోటీ పడుతున్నారు.

జిల్లాలో నాలుగు గురుకులాలు..

జిల్లాలో రెండు బాలికలు, రెండు బాలుర గురుకుల పాఠశాలలో ఉన్నాయి. నరసరావుపేట, సత్తెనపల్లిలో బాలికలు, దాచేపల్లి, వినుకొండలో బాలుర గురుకుల పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 5 నుంచి 10వ తరగతి వరకు మొత్తం 838 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో 514 మంది బాలికలు, 324 మంది బాలురు ఉన్నారు. ప్రతి పాఠశాలలోనూ సీసీ కెమెరాల పర్యవేక్షణలో తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 5 గంటలకు నిద్ర లేచింది మొదలు రాత్రి 9 గంటల వరకు విద్యార్థులపై ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉంటుంది. రాత్రి 9 నుంచి తెల్లవారుజాము 5 గంటల వరకు ఓ నర్సు, పీఈటీ, టీచర్, నైట్ వాచ్‌మెన్ పర్యవేక్షణ ఉంటుంది.

బాలికలకు పూర్తి రక్షణ...

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు చెల్లించలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకులాల్లో చేర్పించేందుకు అమితాసక్తి చూపుతున్నారు. గురుకులాల్లో ఎలాగైనా సీటు సంపాదించాలని తపనతో తమ పిల్లలను ప్రైవేటుగా ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తుండడం గమనార్హం. సీటు వస్తే 5 నుంచి 10వ తరగతి వరకు ఆంగ్లమాధ్యమంలో విద్యతో పాటు ఉచితంగా భోజన, వసతి, ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. 5వ తరగతి నుంచి బ్రిడ్జి కోర్స్, ప్రాజెక్టు బేస్డ్ లెర్నింగ్ వంటి అంశాలపై నిష్ణాతులైన టీచర్లు శిక్షణ ఇస్తున్నారు. 8,9 తరగతుల విద్యార్థులకు మైక్రోటెస్ట్, నెలవారీ పరీక్షలు, అసైన్‌మెంట్లు నిర్వహిస్తున్నారు. 9వ తరగతి నుంచి ఆన్‌లైన్‌లో ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ ఇస్తున్నారు. పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా తర్ఫీదు ఇస్తున్నారు. ఈ క్రమంలోనే 10వ తరగతి విద్యార్థులకు ఇంటెన్సివ్, మైక్రోటెస్ట్, అసైన్‌మెంట్స్, గ్రాండ్‌టెస్టులు నిర్వహిస్తూ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.

నోటిఫికేషన్ జారీ..

2024-25 విద్యా సంవత్సరంలో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం పల్నాడు జిల్లాలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. మార్చి ఒకటి నుంచి 31వ తేదీ వరకు htpp://mjpapbcwreis.apcfss.in/ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 27న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రాత పరీక్ష ఉంటుంది. రాత పరీక్షలో ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తారు. ఒక్కో గురుకులంలో 40 చొప్పున 160 సీట్లను జిల్లాలో భర్తీ చేయనున్నారు.

ప్రతిభ ఆధారంగా సీట్ల భర్తీ



నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తుండడంతో బీసీ గురుకుల పాఠశాలల్లో సీట్లకు డిమాండ్ పెరిగింది. ఒక్కో సీటుకు ఐదు నుంచి పది మంది చొప్పున పోటీ పడుతున్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి నోటిఫికేషన్ విడుదలైంది. 4వ తరగతి పల్నాడు జిల్లాలో చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులు. ప్రతిభ ఆధారంగా సీట్ల భర్తీ జరుగుతుంది.

-డి.వెంకటేశ్వరప్రసాద్, బీసీ గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్, పల్నాడు

మెట్ట భూముల్లోనూ జలసిరి

- వైఎస్సార్ జలకళ కింద రైతులకు బోర్లు
- వర్షాధార ప్రాంతాల్లోనూ ఇక రెండు పంటలు సాగు
- నియోజకవర్గంలో 1800 బోర్లు మంజూరు
- ఇప్పటికే 650 బోర్లు వేసిన అధికారులు
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు



వెల్దుర్తి మండలం శిరిగిరిపాడులో వైఎస్సార్ జలకళ బోరువేస్తున్న దృశ్యం (ఫైల్)

మండలం	మంజూరైన బోర్లు
వెల్దుర్తి	650
మాచర్ల	550
దుర్గి	270
కారంపూడి	180
రెంటచింతల	150
మొత్తం	1800

వెల్దుర్తి: వెనుకబడిన పల్నాటి ప్రాంతంలో మెట్ట పంటలపై ఆధారపడి సాగు చేసుకుంటున్న రైతులకు వైఎస్సార్ జలకళ పథకం వరమై జలసిరులు కురిపిస్తోంది. నల్లమల అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న వెల్దుర్తి మండలంలో రైతులు వర్షాలపై ఆధారపడి పంటలు సాగుచేసుకుంటుంటారు. వర్షాలు పడితే సరి.. లేకపోతే ఆ ఏడాది పంటలు లేక అప్పుల పాలవ్వాల్సిందే. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యేక చొరవతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వద్దకు నియోజకవర్గంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యను తీసుకెళ్లి నియోజకవర్గానికి 1800 బోర్లు మంజూరు చేయించారు. అందులో ఇప్పటికే 650 బోరుబావులు ఏర్పాటు చేశారు. ఈ బోర్లకు బోరు, మోటారు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించి రైతులకు అండగా నిలుస్తుంది.

1800 బోర్లు మంజూరు చేయించాం..



వెనుకబడిన ప్రాంతమైన మాచర్ల నియోజకవర్గానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా 1800 బోర్లను మంజూరు చేయించాం. ఇప్పటికే వెల్దుర్తి మండలంలో 650 బోర్లను వేయించి ఆ బోర్లకు బోరు, మోటారు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను ఇచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. వచ్చే ఖరీఫ్ పంటల నాటికి బోర్లు వేసిన వారందరికీ కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తాం.

– పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ విప్

ఒక్కో బోరుకు రూ.4-5 లక్షల ఖర్చు..

ఒక్కొక్క బోరుబావికి రూ.4లక్షల నుంచి 5 లక్షల వరకు ఖర్చు అవుతుంది. మెట్ట ప్రాంతంలో పంటలు పండక ఇబ్బందులు పడుతున్న పేద రైతులకు వైఎస్సార్ జలకళ ఎంతగానో ఉపయోగపడుతుంది. వర్షాధార భూముల్లో ఒక్కోసారి వర్షాలు పడక ఇబ్బందులు పడే రైతన్నలకు జలకళ దేవుడిచ్చిన వరంలాంటిది. బోరుబావుల ద్వారా వాణిజ్య పంటలను సాగు చేస్తూ రైతులు సంతోషంగా ఉంటున్నారు.

బోరు ద్వారా పంటలు పండించుకుంటాం..



వెల్దుర్తి మండలంలో రైతులు పొలాలను వర్షాలపై ఆధారపడి పంటలు పండించుకుంటాం. వానలు పడితే పంటలు పండుతాయి. లేకపోతే లేదు. అయితే సీఎం వైఎస్ జగన్ వైఎస్సార్ జలకళ ద్వారా బోర్లు వేస్తున్నారని తెలుసుకుని, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ద్వారా మా పొలంలో బోరు వేయించాం. 650 అడుగులో నీళ్లు పడ్డాయి. అధికారులు త్వరలో అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మాకెంతో సంతోషంగా ఉంది. వచ్చే ఏడాది నుంచి బోరు ద్వారా పంటలు పండించుకుంటాం.

– చపారపు హనిమిరెడ్డి, రైతు, శిరిగిరిపాడు

రెండు పంటలు పండించుకుంటాం..



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేద రైతులపై కరుణతో వైఎస్సార్ జలకళ పథకాన్ని తీసుకొచ్చారు. ఈ పథకం ద్వారా మాకు ఎంతో మేలు జరుగుతుంది. బోరుబావులకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వమే భరించడం గొప్పవిషయం. వర్షాధార పంటలు పండించుకునే మాకు బోర్లు మంజూరు కావటం సంతోషం. ఇకముందు ఏటా రెండు పంటలు పండించుకుంటాం. సన్న, చిన్నకారు రైతులమైన మాపై దయ ఉంచి మంజూరు చేసిన సీఎం వైఎస్ జగన్‌కు, ఎమ్మెల్యే పీఆర్కేకు ధన్యవాదాలు

– దిరిసినాల హనిమిరెడ్డి, రైతు, శిరిగిరిపాడు

యార్డుకు భారీస్థాయిలో మిర్చి బస్తాలు

- ప్రతి బుధవారం దిగుమతులు నిలిపివేత
- మిర్చి రైతులు సహకరించాలి
- మిర్చియార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మిర్చి యార్డులో ప్రతి బుధవారం దిగుమతులను నిలిపియేయనున్నట్లు యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ పేర్కొన్నారు. సీజన్ కావడంతో ప్రతి రోజు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీస్థాయిలో రైతులు మిర్చి బస్తాలను తరలిస్తున్నారని తెలిపారు. యార్డుకు అధికంగా మిర్చి తీసుకురావడం వల్ల మిర్చి దిగుమతులు పెరుగుతున్నాయని వెల్లడించారు. దీంతో యార్డులో అమ్మకాలకు, కొనుగోలు చేసిన మిర్చి బస్తాలను బయటకు తరలించడానికి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోందన్నారు. యార్డు ఆవరణలోని సమావేశ మందిరంలో మిర్చి ఎగుమతి, దిగుమతి, ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ నాయకులు, యార్డు అధికారులతో గురువారం సాయంత్రం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. చైర్మన్ రాజనారాయణ మాట్లాడుతూ అందరి సూచనలు, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి బుధవారం దిగుమతులను నిలిపివేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని వివరించారు. అలాగే ప్రతి బుధవారం యార్డులో క్రయ, విక్రయాలు యథావిధిగా జరుగుతాయని, కేవలం దిగుమతులను మాత్రమే నిలిపివేయడం జరుగుతోందన్నారు. మిర్చి రైతులు తమ మిర్చి బస్తాలను బుధవారం తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు. మిర్చి దిగుమతి, ఎగుమతి వ్యాపారులు, ఎక్స్‌పోర్టర్స్, రైతులు వ్యవసాయ మార్కెట్ కమిటీకి సహకరించాలని సూచించారు. సమావేశంలో మిర్చి దిగుమతి వ్యాపారుల అసోసియేషన్ నాయకులు లేళ్ల పెద అప్పిరెడ్డి, కుర్రి సాంబిరెడ్డి, ఎగుమతి వ్యాపారుల అసోసియేషన్ నాయకులు జుగురాజ్ భండారీ, పి.నరేంద్ర, టి.రామకృష్ణ, రమేష్, యార్డు అధికారులు ఆంజనేయసింగ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ మైనార్టీ నాయకుడు



అచ్చంపేట: మాదిపాడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు షేక్ జాన్ సైదా బుధవారం రాత్రి తన అనుచరులతో క్రోసూరులోని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కార్యాలయానికి తరలి వెళ్లి వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో భారీగా చేరికలు కొనసాగుతున్నాయంటే కులాలు, మతాలు, పార్టీలకతీతంగా కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలేనన్నారు. చివరికి టీడీపీకి గ్రామాలలో ఏజెంట్లు కూడా దొరకని పరిస్థితులు ఏర్పడతాయన్నారు. టీడీపీ నుంచి పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా కరువయ్యారన్నారు. జాన్ సైదా మాట్లాడుతూ 15సంవత్సరాలుగా టీడీపీకి ఊడిగం చేశానని, ప్రతిసారి మాదిపాడులో టీడీపీకి అండగా నిలబడ్డానని, కానీ ఏ అభివృద్ధి నోచుకోలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీటీసీ రమేష్ నాయక్, కరీముల్లా, శేషగిరి, గుదారి గోపి, ఉప సర్పంచ్ షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

మేలు జాతి దూడల పెంపకంతో ఉపాధి



చీరాల టౌన్: వ్యవసాయం తర్వాత రైతులకు ముఖ్యమైన పాడిపరిశ్రమలో ఆర్థికంగా వృద్ధి చెందేందుకు మేలు జాతి దూడల పెంపకం చేయూతనందిస్తుందని బాపట్ల జిల్లా పశుసంవర్థక శాఖాధికారి డాక్టర్ మద్దు హనుమంతరావు అన్నారు. గురువారం మండలంలోని గవినివారిపాలెంలో పశువైద్యుడు టి.శివారెడ్డి ఆధ్వర్యంలో పశుపోషకులకు మేలుజాతి దూడల ప్రదర్శన, దూడల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు, శిబిరాన్ని నిర్వహించారు. హనుమంతరావు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చీరాల ఏడీఏ డాక్టర్ ఎస్.చిట్టిబాబు, పశువైద్యాధికారులు పావని, భాగ్యరాజు, విజయప్రకాష్, గొర్రెలు, మేకల పెంపకందారుల ఫెడరేషన్ జిల్లా చైర్మన్ బొట్ల రామారావు పాల్గొన్నారు.

క్రీడలతో కీర్తి ప్రతిష్టలు



కబడ్డీ పోటీల టాస్ వేస్తున్న మంత్రి అంబటి రాంబాబు



ప్రత్యర్థి జట్టు క్రీడాకారుడిని కట్టడి చేస్తున్న క్రీడాకారులు

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- హోరాహోరీగా అంతర్ జిల్లాల బాలబాలికల కబడ్డీ పోటీలు
- క్వార్టర్ ఫైనల్ విజేతలకు నేడు సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు

సత్తెనపల్లి: విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉన్నతమైన భవిష్యత్తుతోపాటు కుటుంబ సభ్యులకు, పుట్టిన ప్రాంతానికి, రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లిలోని వృంద మహిళా జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో 33వ ఆంధ్ర రాష్ట్ర సబ్ జూనియర్స్ అంతర్ జిల్లా స్థాయి బాలబాలికల కబడ్డీ క్రీడా పోటీలు రెండో రోజు గురువారం మంత్రి టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మంత్రి అంబటి.రాంబాబు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఓటమిపాలైన క్రీడాకారులు కృంగి పోకుండా మరింత తర్ఫీదు పొంది విజేతలుగా నిలవాలన్నారు. అనంతరం క్రీడా పోటీలు ప్రారంభించి ఆయన వీక్షించారు. క్రీడాకారులు ఎవరికి వారే గెలుపే లక్ష్యంగా చేసుకొని పోటీపడ్డారు. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహించిన ఈ కబడ్డీ పోటీల్లో లీగ్ పూర్తి చేసుకొని గుంటూరు, చిత్తూరు, శ్రీకాకుళం, వైఎస్సార్ కడప, విశాఖపట్నం బాల, బాలికలు జట్లు, విజయనగరం, కర్నూలు బాలికల జట్లు, తూర్పు గోదావరి బాలుర జట్టు క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాయి. వీరిలో గెలుపొందిన జట్లకు శుక్రవారం సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు నిర్వహించనున్నారు. అనంతరం జాతీయ స్థాయిలో బీహార్‌లో ఆడే ఆంధ్రప్రదేశ్ బాలబాలికల కబడ్డీ జట్లను ఎంపిక చేయనున్నారు.

కార్యక్రమంలో వృందా మహిళా జూనియర్ కళాశాల డైరెక్టర్, క్రీడా పోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ అనూష గంగారపు, ప్రగతి కళాశాల డైరెక్టర్ పరిటాల నరేష్, వైఎస్సార్ సీపీ నాయకులు మామిడి.రాము, పక్కాల సూరిబాబు, బాసు లింగా రెడ్డి, వేపూరి శ్రీనివాసరావు, అచ్యుత శివప్రసాద్, తుమ్మల వెంకటేశ్వరరావు, యానాది, వ్యాయామ ఉపాధ్యాయులు ఆరిక శ్రీరామిరెడ్డి, నందిపాటి నర్సిరెడ్డి, షేక్ రస్‌హుస్సేన్, శేషయ్య, ఎస్.అచ్చిరెడ్డి, సుదర్శన్, వేళంగిణి రెడ్డి, గంపా శ్రీను, శాస్త్రి, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి ప్రభుత్వాన్ని ఆదరించండి

- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి
- వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న మార్కెట్ యార్డ్ సభ్యులతో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేటరూరల్: రైతు పక్షపాతి ప్రభుత్వాన్ని తిరిగి ఆదరించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం గురువారం మార్కెట్ యార్డులో నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా శనివారపు వాసుదేవరెడ్డి, వైస్ చైర్మన్‌గా పులుసు అన్నపూర్ణమ్మ, కమిటీ సభ్యులుగా నూతలపాటి స్వరూప, కాసు కృష్ణవేణి, బాసల సామ్రాజ్యం, పేరుబోయిన రామయ్య, నక్కా వెంకట కోటేశ్వరరావు, బత్తుల లక్ష్మీపద్మలత, షేక్ బేబీ ఆషా, తడికమళ్ల చిన్న వెంకటనర్సయ్య, తాతపూడి కవిత మాధూరి, కంభ శ్రీనివాసరావు, పెనుగొండ ప్రభాకర్, బచ్చు రామనాగేశ్వరరావు, తడికమళ్ల చినహనుమంతరావులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లలో రైతులకు మేలు జరిగేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. నూతన పాలక మండలి సభ్యులు రైతుల సంక్షేమానికి పనిచేయాలని సూచించారు. నరసరావుపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించడంతోపాటు రూ.150కోట్లతో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టబోతున్నట్టు తెలిపారు. మార్చిలో ఈ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. 75 సంవత్సరాలుగా ఉన్న లింగంగుంట్ల భూముల సమస్య కొలిక్కి వచ్చిందన్నారు. 1900 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా కోర్టు నుంచి అనుమతి తీసుకున్నట్టు తెలిపారు. రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీని మినహాయింపు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. దీని ద్వారా రూ.50కోట్లు రైతులకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. సంతగుడిపాడులో వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీ, రొంపిచర్లలో కేంద్రీయ విశ్వవిద్యాలయం నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పూరా భాస్కరరావు, పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, కృష్ణ, గుంటూరు, పల్నాడు జిల్లాల పల్సెస్ ఎక్స్‌పోర్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వరరావు, జిల్లా అయిల్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల నరహరిరావు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ యన్నం వెంకటనర్సిరెడ్డి, జెడ్పీటీసీ పదముత్తం చిట్టిబాబు, ఎంపీపీ మూరబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అసెంబ్లీ పరిశీలకుల నియామకం

సాక్షి ప్రతినిధి, గుంటూరు: గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల అసెంబ్లీ పరిశీలకులను నియమిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. గుంటూరు ఈస్ట్ పరిశీలకునిగా మిట్టపల్లి రమేష్ బాబు, గుంటూరు వెస్ట్ పరిశీలకునిగా రాతంశెట్టి సీతా రామాంజనేయులు(లాలుపురం రాము), తెనాలి పరిశీలకునిగా మందపాటి శేషగిరిరావు, ప్రత్తిపాడు పరిశీలకునిగా మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు.

- బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గ పరిశీలకునిగా శ్యాంప్రసాద్ రెడ్డి, రేపల్లె నియోజకవర్గం పరిశీలకునిగా అడపా శేషగిరిరావు, బాపట్ల పరిశీలకురాలిగా నల్లమోతు రూత్‌రాణి, పర్చూరు పరిశీలకునిగా తల్లం సాయిగోపాలకృష్ణ నియమితులయ్యారు.
- పల్నాడు జిల్లా చిలకలూరిపేట పరిశీలకునిగా చిట్టా విజయభాస్కర్‌రెడ్డి, నరసరావుపేట పరిశీలకునిగా షేక్ గులాం రసూల్, సత్తెనపల్లి పరిశీలకునిగా పడాల సాంబశివారెడ్డి, వినుకొండ పరిశీలకునిగా యర్రం వెంకటేశ్వరరెడ్డి, మాచర్లకు దేవేళ్ల రేవతిని నియమించారు. పార్టీ పరిశీలకులుగా నియమితులైన వారు ఆయా నియోజకవర్గ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషిచేస్తారు.

నరసరావుపేట పార్లమెంట్‌లో చరిత్ర సృష్టిద్దాం

- అనిల్‌కుమార్ పర్యటన విజయవంతం చేయాలి
- ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



పిన్నెల్లిలో జరిగే బహిరంగ సభ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాసు

మాచవరం: నరసరావుపేట పార్లమెంట్‌లో చరిత్ర సృష్టిద్దామని, వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేద్దామని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నరసరావుపేట లోక్‌సభ నియోజకవర్గం సమన్వయకర్త అనిల్‌కుమార్ యాదవ్ పర్యటనకు సంబంధించి మండలంలోని అన్ని గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం గురువారం నిర్వహించారు. ఈనెల 26న మండలంలోని పిన్నెల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న అనిల్ కుమార్ యాదవ్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులుగా ఓసీలే ఎన్నికయ్యారని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో మొదటిసారిగా నరసరావుపేట పార్లమెంట్ సమన్వయకర్తగా బీసీ వర్గానికి చెందిన యువకిషోరం అనిల్‌కుమార్ యాదవ్‌ను నియమించడం హర్షనీయమన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క అడుగు ముందుకు వేస్తూ ఆర్థిక అసమానతలను రూపుమాపాలని, కుళ్లు రాజకీయాలకు స్వస్తి పలకాలని సామాన్యులకు రాజకీయ అవకాశాలు కల్పించారని అన్నారు. ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేసి చరిత్ర సృష్టించాలని, ఆ చరిత్రలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాచవరం మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం మండలంలోని పిన్నెల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ స్థల ప్రదేశాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, జెడ్పీటీసీ శివాయాదవ్, వైస్ ఎంపీపీలు చింతపల్లి నన్నేసైదా, సీహెచ్ లక్ష్మయ్య, సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి అంబటి కోటయ్య, వైఎస్సార్ సీపీ మండల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాల కన్వీనర్లు, మండల కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏటీఎంలో చోరీ యత్నం విఫలం

- ధ్వంసం చేసిన దుండగులు
- తెరుచుకోని సేఫ్ లాకర్
- పోలీసుల అదుపులో అనుమానితుడు



గణపవరం మెయిన్ రోడ్డులో దుండగుడు ధ్వంసం చేసిన ఏటీఎం



చోరీ కోసం ఉపయోగించిన గడ్డపార, ఇనుప వస్తువులు

నాదెండ్ల: గణపవరం గ్రామంలో గురువారం తెల్లవారుజామున ఏటీఎంలో చోరీకి విఫల యత్నం జరిగింది. గ్రామంలోని మెయిన్‌రోడ్డులో ఇండీక్యాష్ ఏటీఎం కేంద్రం ఏడాది కిందట ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఏటీఎం వద్దకు వచ్చి గడ్డపార, ఇనుప రాడ్డు, సుత్తి, చువ్వలతో ఏటీఎం మెషీన్‌ను ధ్వంసం చేశారు. అయితే ఏటీఎం సేఫ్‌లాకర్ తెరుచుకోకపోవటంతో చేసేది లేక వెనుదిరిగాడు. చోరీకి ఉపయోగించిన వస్తువులను అక్కడే వదిలేశాడు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో దుండగుడు తెచ్చిన వస్తువులను తిరిగి తీసుకెళ్తుండగా స్థానికులు ప్రశ్నించటంతో పరారయ్యాడు. బుధవారం తెల్లవారుజామున బొడ్డురాయి సెంటర్‌లోని బెంగళూరు బేకరీలో జరిగిన చోరీ విషయం విదితమే. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించి విడిచిపెట్టారు. పోలీసులు విడిచిపెట్టిన దుండగుడే ఏటీఎంను పగలగొట్టాడని స్వయంగా చూసిన స్థానికులు చెబుతున్నారు. చోరీ యత్నం తెలుసుకున్న పోలీసులు ఏటీఎం కేంద్రాన్ని పరిశీలించారు. అనుమానితుడిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

రేపు సేవకుల జిల్లాస్థాయి సదస్సు

వైఎస్ విమలారెడ్డి రాక



సమావేశంలో మాట్లాడుతున్న బిషప్ జయప్రకాష్

నరసరావుపేట: పట్టణంలోని కోట సెంటర్‌లో గల జమిందార్ ఫంక్షన్ హాలులో శనివారం జిల్లాస్థాయి సేవకుల సదస్సు నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ అధ్యక్షులు బిషప్ జయప్రకాష్ పేర్కొన్నారు. ఈ సమావేశానికి డాక్టర్ వైఎస్ విమలారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. గురువారం పట్టణంలోని బీసీ కాలనీ చర్చిలో ప్రెసిడెంట్ బిషప్ జయప్రకాష్ అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు హాజరయ్యారు. జయప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రార్థన మందిరాల నిర్మాణం కోసం ఉన్న అవసరాలు, శ్మశానవాటికలకు అవసరమైన స్థలాలు, ప్రతి మండలంలో క్రిస్టియన్ కమ్యూనిటీహాళ్లు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పాస్టర్లకు నెలకు రూ.5వేలు గౌరవ వేతనం కోసం అందరూ అర్జీలను తీసుకొని హాజరుకావాలన్నారు. విమలారెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళతారన్నారు. కావున పాస్టర్లు అందరూ తప్పకుండా హాజరుకావాలని కోరారు. బిషప్ షాలెంరాజు, పాస్టర్లు కాల్వ ఏసుపాదం, భాస్కర్, అన్ని మండలాల పాస్టర్స్ ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరికి అలెగ్జాండర్ గ్రహంబెల్ అవార్డు



ఢిల్లీలో టీసీఎస్ నుంచి అవార్డు తీసుకుంటున్న రాజరాజేశ్వరి

కారంచేడు: మండలంలోని రంగప్పనాయుడువారిపాలెం గ్రామానికి చెందిన రావెల్ల వీరరాఘవయ్య, శ్రీదేవి దంపతుల కుమార్తె రావెల్ల రాజరాజేశ్వరికి సెంట్రల్ గవర్నమెంట్ నేషనల్ అవార్డు (అలెగ్జాండర్ గ్రహంబెల్ అవార్డు) సొంతం చేసుకున్నారు. చీరాల ఇంజినీరింగ్ కాలేజ్‌లో కంప్యూటర్ సైన్స్‌ను పూర్తి చేసుకున్న రాజరాజేశ్వరి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ విభాగంలో ఆన్‌లైన్ పరీక్షలకు హాజరైంది. వీటిలో చూపిన ప్రతిభకును గుర్తించిన నిర్వాహకులు ఈ అవార్డును బహూకరించారు. అవార్డు న్యూఢిల్లీలో 21వ తేదీన అందుకున్నారు. బెంగళూరులో ఫుల్‌స్టాక్ డెవలప్‌మెంట్‌లో పూర్తిస్థాయి శిక్షణ పొందానని ఆమె తెలిపింది. ఈ అవార్డు వలన భవిష్యత్‌లో మంచి ఉన్నత విద్యను పొందేందుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. మట్టిలో మణిక్యంగా పల్లెటూరి నుంచి ఈ అవార్డుకు తీసుకున్న తన కుమార్తెను చూసి గర్వపడుతున్నామని తల్లిదండ్రులు పేర్కొన్నారు.

కవిత్వం ఒక తపస్సు వంటిది

కవి బీరం సుందరరావు



రచయితను సన్మానిస్తున్న బాపట్ల జిల్లా రచయితల సంఘం నాయికులు

బాపట్ల: కవిత్వం ఒక తపస్సు అని, అందులో నిష్ణాతులు కావాలంటే ఎన్నుకునే కవితా వస్తువు పట్ల అవగాహన కలిగి వుండాలని ప్రముఖ కవి బీరం సుందరరావు పేర్కొన్నారు. బాపట్ల జిల్లా రచయితల సంఘం, రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల, బత్తుల సర్వీస్ ట్రస్ట్ చీరాల సౌజన్యంతో నిర్వహించిన అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని బీరం మాట్లాడారు. సామాజిక మాధ్యమాల ద్వారా నేడు కవిత్వం వ్యాప్తి చెందటం శుభ పరిణామం అయినప్పటికీ ఆ కవితా వస్తువు పట్ల నేటి వర్ధమాన కవులు బాధ్యత వహించటం లేదన్నారు. కవిత్వం రాయదలుచుకున్న వారు ముఖ్యంగా భాష పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన అధ్యక్షుడు తిమ్మన శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ పాత తరం కవులను, రచయితలను స్ఫూర్తిగా తీసుకుని తాము సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, బాపట్ల జిల్లాగా రూపాంతరం చెందాక బాపట్ల కవిత్వ పరిధి విస్తృతమయ్యేందుకు కృషి చేస్తున్నామన్నారు. బాలలలో తెలుగు భాషాభివృద్ధి కోసం త్వరలో వర్క్‌షాపులను నిర్వహించేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు పెన్మెత్స నాగరాజు పేర్కొనగా, వర్ధమాన సినీ కవి ధవళేశ్వరపు జగదీశ్ తెలుగు పద్య వైభవాన్ని వివరించడమే కాక పద్యాన్ని అర్థం చేసుకునే క్రమం తెలిసుండాలని, భాష చారిత్రక అంశాలను వివరిస్తూ మాతృభాష మనుగడ కోసం చేపట్టవలసిన చర్యలను వివరించారు. ప్రముఖ పద్య, వచన కవులైన డాక్టర్ నారాయణం శేషుబాబు, అబ్దుల్ హాఫీజ్, వంగర శ్రీధర్‌లను పెన్మెత్స శ్రీరామరాజు సాహిత్య పురస్కారాలతో సత్కరించారు. అనంతరం రాష్ట్రస్థాయి వచన కవితల పోటీలో విజేతలైన గోలి రామచంద్రరావు, చుండూరి శేషమాంబ, హైమావతి సత్య, వి.ఎస్.ఎన్.శర్మ, లీలాకృష్ణ, పూర్ణ ప్రజ్ఞలకు బహుమతి ప్రదానం చేశారు. భాగి కృష్ణమూర్తి తెలుగు పద్య గానాలాపనతో సభికులను అలరించగా, ఎయిమ్ సేవ సంస్థ విద్యార్థులు ప్రదర్శించిన ''వంకర టింకర శా'' సందేశాత్మక హాస్య నాటిక ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యదర్శి నందిరాజు విజయ్‌కుమార్ సభా నిర్వహణను చేయగా బత్తుల బ్రహ్మారెడ్డి, డాక్టర్ రావూరి వీరరాఘవయ్య, గుండ్రెడ్డి సత్యనారాయణ, లక్కాకుల వెంకటరావు, షేక్ బాబావలి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో రెండున్నర ఏళ్లు జైలు

అమరావతి: మండల పరిధిలోని పెదమద్దూరులో 2019వ సంవత్సరంలో జరిగిన ఇరువురుపై దాడి సంఘటనలో అత్తోట రూబెనుకు గురువారం సత్తెనపల్లి కోర్టులో రెండున్నర సంవత్సరాల జైలు శిక్ష విధించారు. పోలీసులు అందించిన సమాచారం ప్రకారం... 2019వ సవంత్సరం సెప్టెంబరు 28వ తేదీన మండల పరిధిలోని పెదమద్దూరు గ్రామానికి చెందిన అత్తోట రూబెను అదే గ్రామానికి చెందిన కుక్కమళ్ల సోమమ్మ, అమె కుమారుడు కుక్కమళ్ల రాజేంద్రప్రసాద్‌లపై గొడ్డలి, కత్తితో దాడి చేసి గాయపరిచాడు. ఈ సంఘటనపై అప్పటి ఎస్ఐ డి.రవీంద్రబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసును గురువారం సత్తెనపల్లి సెషన్స్ కోర్టు జడ్జి డి.వెంకటనాగలక్ష్మి విచారించి దాడికి కారకుడైన రూబెనుకు రెండున్నర సంవత్సరాల జైలు శిక్ష విధించారు.

ఎన్జీరంగా వర్సిటీలో ఉయ్యాలవాడ వర్ధంతి



ఉయ్యాలవాడ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వీసీ డాక్టర్ శారదజయలక్ష్మిదేవి

గుంటూరు రూరల్: బ్రిటీష్ పాలకును ఎదిరించి స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మొదటి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్ శారదా జయలక్ష్మిదేవి తెలిపారు. ఉయ్యాలవాడ వర్ధంతి సందర్భంగా లాంఫాంలోని విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో గురువారం ఉయ్యాలవాడ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఉయ్యాల వాడ నిత్య పోరాట యోధుడని తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామారావు, జాయింట్ రిజిస్ట్రార్ ఎం.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ One Sitting BA, BCOM, BSC, B.Tech, BPT, BPED, Agbsc pharmacy, ANM, GNM, BSC Nursing, LLB, Phd, Ph: 8919213858.

REAL ESTATE

■ పల్నాడు జిల్లా నకిరేకల్లు మండలం మెయిన్‌రోడ్ ప్రక్కనే ఉన్న 16 సెంట్లు స్థలం ఇంటికి గాని, కమర్షియల్‌కు ఉపయోగపడే స్థలం అమ్మకమునకు కలదు ✆8121281993

PLOT FOR SALE

■ అమరావతిరోడ్డు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (లాం) ఎదురు వేగంగా నిర్మాణము జరుగుచున్న విల్లాస్ /ఓపెన్ ప్లాట్స్ వెంచర్‌లో E/W ఫేసింగ్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. 63097 63997

LEASE

■ గుంటూరు పరిసర ప్రాంతాల్లో 4000 చ॥ అడుగులు గల భవనం విద్యాసంస్థ నిర్వహణ కోసం లీజుకు కావలెను. 8919555874, 8142431240

TO-LET

■ GNT పొత్తూరువారితోట 3వ లైను నందు 2BHK, గ్రౌండ్‌ఫ్లోర్ ఇండివిడ్యువల్ హౌస్ కార్ పార్కింగ్‌తో రెసిడెన్షియల్/ కమర్షియల్‌గా అన్ని సౌకర్యములతో అద్దెకు కలదు. సంప్ర: 9985110006, 9848483863

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 945 945 3338

■ బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

WANTED

■ Need machine operator (training will be provided) Any degree Age: 18-30, Timings: 8:30-7:30, Sal: upto11k Cont: pattabhipuram Cell: 8712128699

■ నారాకోడూరు, పొన్నూరు పరిసర ప్రాంతాలలో సెక్యూరిటీ గార్డులు కావలెను. మరియు హోటల్‌లో ఫుడ్ సర్వింగ్ కొరకు బాయ్స్ మరియు గార్ల్స్ కావలెను. 9652689259, 9885991250

■ యడ్లపాడు వద్ద గల బోయపాలెంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అ:10th,ఇంటర్,12గం॥డ్యూటీ-12500. సంప్ర॥✆9502087373

■ పార్ట్‌టైమ్ మాన్యువల్ అస్సింప్లయిస్ & రిటైర్డ్ (govt / pvt) ఎంప్లాయిస్, పార్ట్‌టైమ్/ఫుల్ టైమ్ వర్క్ కలదు. బ్యాంక్స్, రియల్‌ఎస్టేట్ నందు చేయుటకు కావలెను:✆9989077553

■ వెబ్ పేజీ యాప్ నందు వర్క్ చేయుటకు డిజైన్ డెవలపర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, తెలుగు, ఇంగ్లీష్ టైపిస్టులు కావలెను. అర్హత: ఇంటర్, గుంటూరు సంప్ర॥ 7799988837

■ సత్తెనపల్లి ఆఫీస్ నందు పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్ కావలెను. అర్హత: 10+ఇంటర్, డిగ్రీ మరియు బేసిక్ కంప్యూటర్ నాలెడ్జి. 7013894058

■ మందాడి, మాచర్ల, నాగార్జున సాగర్ ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. రూమ్‌ఫ్రీ, జీతం: 12500/-. ✆ 7569673994

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఫామ్ ల్యాండ్స్ కంపెనీలో వర్క్ చేయుటకు డోర్ టు డోర్ మార్కెటింగ్ టీమ్స్, మార్కెటింగ్ టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం 12000+ ఇన్సెంటివ్స్ సంప్ర: 9010320501

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్ / ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. 9502615217

■ గుంటూరు,విజయవాడలోని ప్రముఖ హాస్పిటల్స్ లలో పనిచేయుటకు వార్డ్‌బాయ్స్, నర్సింగ్ ఎయిడ్ స్టాఫ్ కావలెను.అ:10thపాస్, ఇంటర్వ్యూ: 22,23,24 తేదీలలో సంప్ర: 8121129652

■ Drivers మరియు Male Nursing ప్రముఖ కంపెనీ నందు పనిచేయడానికి కావలెను. 93463 70090

■ ప్రముఖ కంపెనీ పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. డైలీ పేమెంట్స్ కలవు. మీ పేరు అడ్రస్ కాల్/వాట్సాప్ చేయగలరు. 98856 82589

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు వర్క్ చేయుటకు డోర్‌టుడోర్ మార్కెటింగ్ టీమ్స్, మార్కెటింగ్ టీమ్‌లీడర్స్, లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర: 9390963940

■ గుంటూరులో గల ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పనిచేయుటకు అకౌంటెంట్ (అ:ట్యాలీ+ ఒక సం॥ అనుభవం), ఆఫీస్‌బాయ్స్, సైట్ సూపర్‌వైజర్స్ (M/F) కావలెను. సంప్ర: 9963784919

■ Ltd కంపెనీలో డేటాఎంట్రీ, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, సూపర్‌వైజర్స్, అకౌంటెంట్స్, ఆఫీస్ ఇన్‌చార్జెస్, మనీరిసీవర్, ఆఫీస్‌బాయ్స్, హెల్పర్స్ Q:10th-PG.జీ.10-25వేలు. ఫోన్: 7993976590

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 8573633520, 9059633520.

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ పేజీలు పంపుతూ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. డైలీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సాప్ చేయగలరు. 95027 12418, 90306 12483

■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్లలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ + జీ: 15-16 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 92814 52843, 92814 52838

■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ కాల్స్ మాట్లాడడానికి ఫిమేల్ టెలికాలర్స్ అ. కా.ను జీ. 17k to 29k డీటేల్స్ వాట్సాప్ చేయండి. ఫోన్: 9885428966

■ డ్వాక్రా మహిళలకు, నిరుద్యోగులకు ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, పెన్సిల్స్, మాస్క్ తయారు చేయటానికి, పెట్టుబడి మీరే పెట్టుకొనేవారికి ఉచిత శిక్షణ. ఫోన్: 9491985585.

FACULTY TEACHERS

■ Wanted Teachers to Primary and Pre Primary Classes. (Savalyapuram) Salary Negotiable Please Contact: 7907219972

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100 మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పేపర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని పరిశీలించిన పిదప ప్రత్యుత్తరం ఇవ్వమని మా పాఠకులను కోరుతున్నాం. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.